[illegible]

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H E H The Nizam's Dominions, (Hyderabad Dn)

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు–దక్కను

1031-8

GOLKONDA PATRIKA.

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర వైశాఖ బ॥ ౫ శనివారము (17—5—30 | సంచిక

దేశభక్తుని కారాగృహవాసము

ఆంధ్ర మండల కాంగ్రెసు శిరోమణి యగు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఒక సంవత్సరము కఠిన శిక్షకు పాత్రులై చెర సాల కేగిరి. వెంకటప్పయ్య పంతులుగారు ౬౦ సంవత్సరముల వయస్సు దాటిన వృద్ధులు. రక్తనాళములు దుర్బలపడుటచే గొంతుకలో నుండి హృద్రోగముచే బాధపడు చున్నారు. వారి సతీమణి పక్షవాతముచే మంచము పట్టి యున్నది. కుమార్తె కూడ వ్యాధిగ్రస్తురాలై యున్నది. వారి కుపచారము చేయుటకు గూడ నింటిలో నెవరును లేరు. ఇట్టి సందర్భములో పి యోద్యమమున వంటు జేరవలదని మిత్రులెందరో వారిని గోరిరి. కాని మహత్తరమైన యీ తరుణములో దేశభక్తులై టుపేక్షించి యూరకొనగలరు? వారు తమ యారోగ్యమును గూర్చి ఆలోచించలేదు. గృహములోని బాధలను గూడ దలంచుకొనలేదు. ఈశ్వరుని పై భారము వేసి సేనాధిపత్యము స్వీకరించి ప్రభువుల యనుగ్రహమునకు పాత్రులై కఠిన శిక్షకు లోనైరి. వీరికి కొంతము ముందో వెనుకనో వీరి ప్రియ శిష్యగణము జైళ్లలో ప్రవేశించు చున్నారు. ఆత్మ గౌరవము గల వారికి నేడు బయట స్థానము లేదు. దేశభక్తులకు నేడు మూడే గత్యంతరములు. ప్రభుత్వము వారి కనికరమునకు పాత్రులై జైళ్లకు నడుగుటో, లేక పోలీసువారి లాటీలకు గురియై ఆసుపత్రుల కేగుటో లేక మిలిటరీ వారి గుండ్లకు బలియై కంగ్ యాత్ర చేయుటో [illegible]

ఘోరమైన హత్య

తల్లి క్రూరత్వమువల్ల కుమారుని పత్ని యుక్తము ఆత్మహత్య గావించుకొనుట

మాచర్ల పేట తాలూకాయందు [illegible] సమీపమున ఒక గ్రామము గలదు. ఆ గ్రామమందు శ్రీ శ్రీ దామిడి లక్ష్మీనారసింహారెడ్డిగారి కుమారులు మాతాపితృ సమేతముగ సుఖముగ నివసించుచుండిరి. వీరు చిన్నవయస్కులైనప్పటికి చాలా ఔదార్య స్వభావులై బీదలపాలి టి పెన్నిధానమై వర్తించుచుండిరి. వీరి సతీమణి మహాపతివ్రత. సతీపతులు చాల చిన్నవయస్కులు. దేశముఖుగారి వయస్సు ౨౨ సంవత్సరములు. వారి సతియొక్క వయస్సు ౧౬ సంవత్సరములు. ఆమె ఏడు నెలల గర్భవతి. వీరు అన్యోన్య దాంపత్య సుఖము ననుభవించుచుండగా వీరి మాతృ వీరిని ఎక్కువగా దూషించుచుండెను. ఈమె తన మనోభీష్టము వలన స్వజన పరజన భేదము లేకుండ అందరిని ఒకే విధముగా పీడించుచు ఈవిషయములో విఖ్యాతియు పేరు గాంచినది. ఈమె ఇంతియేగాక దొరతనము వారిచే నిషేధింపబడిన సారాయి బట్టీలను పెట్టి దానివలన కొంత లాభము సంపాదించుచుండెడిది. కుమారుడైన వెంకట నరసయ్యగారు తల్లిగారిని అట్లు చేయవలదని ఎన్ని పర్యాయములు బోధించినను

వరిపై నెవ్వరిగమున బ్రవహించునో ఎవరు చెప్ప గలరు

కృషా ప్ర కా

కొంచెమైనను లెక్కచేయలేదు. తుదకు పోలీసువారు బట్టీలను పట్టుకొని పంచనామా చేసిరి. ఇది తన కోడలి వలననే జరిగినదని ఆమె దినములో [illegible] భోజన మేమియు నిచ్చెడిది కాదు. ఎక్కడికో వెళ్లిపోవుటకు కోడలు కరుణతో కాలముగడపెను. ఈ ఘోర కుమారుడు కల్లప్పుడు మాటలచే నొప్పింపబడుచుండెను. ఇట్లు నొప్పింపబడుచున్నప్పటికి తల్లి నేమియు యనలేక ఆమె పాపముని చేరి తుదకు మరణమే ఆ పీడను తొలగించునని ఎంచి తన అభిప్రాయమును పతివ్రతాతిలకమగు తన భార్యకు దెలిపెను. ఈ మాటలు వినినంతనే ఆ బాల పతివ్రత తనంతరము తన బ్రతుకు వ్యర్థమని తాను ఆత్మహత్య చేసికొనుటకు పూర్వము తనను గూడ జంపవలసినదని తెలిపెను. దేశముఖుగారు అట్లే చేయుటకు ఒక నిలువు కత్తిని సంపాదించుటకు ప్రయత్నించిరి కాని సాఫల్యములు కాకపోయిరి. తుదకు ప్రమోదూత నామసంవత్సర వైశాఖ శు ౭ మంగళవారము దినమున పగలు ౧౨ గంటలకు తన శయన గృహ కవాటమును బంధించి భార్యయొక్క చాపమీద కూర్చుండి తలగడపై శిరమును బెట్టి భర్త ఒక చూరకత్తిని చేబూని ఏడునెలలు గర్భధారిణియై యుండునట్టి యామె యొక్క కంఠమును తెగగోసి పరలోకమునకంపెను. అట్లు గొంతు గోయుచుండ ఆమె మూల్గనైన లేదట. ఔరా! స్త్రీలు ఎంత సాహసవంతులు! ఈ స్త్రీ సాహసము అభినందనీయముగాదా! తరువాత దేశముఖుగారు అంతకు ముందే మందుచే నింపబడిన తుపాకి గొట్టమును తన గొంతుకు పెట్టుకొని కాలి బొటన వ్రేలితో తుపాకి గుఱ్ఱమునొత్తి తుపాకిని ప్రేల్చి దానితోనే

తాము గగనమునకు వెళ్లిరి. ఎంతటి సాహసము. వెడలుచుండగల తల్లిగారి దుర్మార్గమెంత పనిచేసినదో!!

తుపాకీచప్పుడు వినగానే గ్రామస్థులందరు వచ్చి కవాటమును బలాత్కారముగా తెరచి ఆత్మహత్యచే విగతజీవులైయున్న వారిని గాంచి దుఃఖ సాగరమున మునిగియుండిరి. దేశముఖుగారి తల్లి కాంతముతో వక్కడి కరుడంచి కోడలి మీద సొమ్ములన్నిటి భద్రపరచి ఎప్పటివలెనే తన విధికృత్యములయందు నిమగ్నయయ్యెను. అంతపోలీసు వారరుదెంచి పంచనామా చేసి రెండు శవములను మాచర్లపేటకు తీసికొనిపోయి డాక్టరుచే పరీక్ష చేయించిరి. వీర పతివ్రతకు గర్భములో ఏడు నెలల మొగశిశువున్నదట. ఆ సమయమున దేశముఖుగారి చిన్నాయన యగు దామిడి వెంకటరామారెడ్డిగారు తదితర బంధువులు శవముల వెంటనే యుండి డాక్టరు పరీక్షానంతరము దహనకృత్యముల నిర్వర్తించి తమ స్వగ్రామములకు వెళ్లిరి. ఇంతజరిగినను వారితల్లిగారు పూర్వమువలెనే నిర్వికారులై యున్నారని తెలియుచున్నది.

ఇట్లు

స్వ. వి.

సభలు వాటి ప్రాముఖ్యత

అగ్రాసనాధిపా. సభాసదులారా.

ఐదుగురు కలిసి యొకచోటనాలోచించుటయే సభయన బడును. పంచముఖి పరమేశ్వరః ఇది మనపెద్దల వాక్యము, అనగా ఏపని ఐదుగురు కలిసిచేయుదురో అది పరమేశ్వరునిచే మెప్పొందును. మనమందరు మెల్లప్పుడును పరమేశ్వరునికి మెచ్చితమైన పనులు చేయవలయుననిగదా మన యుద్దేశము. ఇప్పుడుకూడ ఏ గ్రామములోనైనను ఏపని అయినను ఐదుగురు కలిసిచేసినప్పుడు అదియెంతపెద్ద యుద్యోగియైనను ఒప్పుకొనును. ఇదియే పంచాయితి తీర్పుఅనబడును. ఒకరికి గాకే పడినంది ఒక సభచేసినను బాగుండును ప్రతిననిషేధిని పడినది మంచిదర మనము భావములు ఒంటరిగా తనుదరనేరవు. నేటికాలములో అన్నిదేశముల కంటె వృద్ధిలో నుండే సాధనము చాలపెద్దదిగదా, ఈ వృద్ధికి ముఖ్యము సభలే! ఏలయన సభలవలన సంఘీభావము కలుగును. నవనాగరికత నిప్పుడు సంఘీభావములవలన ప్రపంచములో వెల్లడుల జేయుచున్నను వరిదేకాదు. ప్రపంచమునే గెలువవచ్చును.

ఉదా—ఒకకిరాతు వలయములో పక్షులపట్టుటకై వలపన్నెను ఇంతలో పావురములగుంపొకటి వలలోనున్న బియ్యము తినుటకై వలలో గిగుల కొనెను, కొంతసేపటికి ఇవన్నియు ఐకమత్యముచే వల నెత్తుకొని నెగిరిపోయెను మరియు చలిచీమలు ఎంతపెద్ద బలముగలసర్పమునైనను జంపగలుగును. చూడుడు పక్షులు చీమలు ఎంతపెద్దపనిని సాధించి ఆ పదనుండి తొలగిపోయినవికొని అవిమాత్రము మనుష్యులకంటె పెద్దవి కావుకదా మనుష్యుడు సృష్టికోటిలో శ్రేష్ఠుడు. దేవుడు మనకు బుద్ధినిచ్చి యున్నాడు గదా మన బుద్ధిచే ఐకమత్యమును సాధింప వలెను.

వాయువిమానములు పొగబండ్లు పొగయోడలు మొదలగు వాహనములు వార్తావ్యాప్తికై బ్రాడ్ కాస్టింగు పరికరములను బాగుగాను వెంబడి లభ్యమయి యును. దుర్లభమగుతరి విద్యుచ్ఛక్తిచేననేక యంత్రముల నడుపగలుగు శక్తియు క్రొత్త క్రొత్త వాద్యములు ప్రబలుచోలది క్రొత్త ఔషధములును మనకేరీతి లభ్యమగుచున్నవో అటులనే నూతన భావము లుద్భవించి నప్పుడెల్లవాని వ్యాపనమునకై సభలు మహాసభలు తమంతటతామే ఆ ప్రయత్నకముగా ఏర్పడుటయు భావోద్రేకములు తగినప్పు డెల్లనవికను మరుగవుటయు ప్రకృతి ధర్మమై కన్పట్టుచున్నది. అయ్యవి సెట్టి మార్గమును త్రొక్కిన బాగుండును మనదేశమందును ఆట్టిసభలేసెట్లు యుండుననునవి విషయములు కొన్నిటి నింకను విమర్శింప వలసి యున్నది ప్రపంచమందెల్లెడలను సభలను సమావేశములు గుచున్నవి, మనదేశమందును అట్టిపరిస్థితులే సభకనిపించ యున్నవను వార్తాపత్రికల వలన మన కెంతయేని స్పష్టమగుచున్నది.

వివిధసభలు వివిధోద్దేశములచే ప్రేరేపింపబడి యీ సభల భావి భాగ్యాభ్యుదయమే సర్వ జావాలంభంబు నేననేలు ప్రజలు పాల్గొనుట కనకోల్పు గల్గించు చున్నది, పాల్గొనుటయేగాక అట్లు పాల్గొనినవారి భావములు తమంట యనిమాయు క్రొత్త ఆదర్శములు గలుగజేయును. సభలు జరుగుట వలన అట్టివింకన్ని యూ కొనసాగింప వలసిన ఆవశ్యకత మనకు తెలియుచున్నది. ఈ ప్రపంచమందున ఏ రెండువ్యక్తుల భావములు గమనించినను అవి సర్వదా ఏకరీతిన యుండుట మృగ్యమనిపించును.

ఒక సంస్థను వృద్ధికి తీసుకొని రావలయునని ఎందరికివారు ప్రయత్నించి పలువురు పలుమార్గముల త్రొక్కిన యట్టిది కొనసాగ నేరదు. కావున పండరువారి చోట సమావేశమైన వారివారి భావములు వెలబుచ్చి యీ సంస్థనెట్టి వృద్ధికి తేవలెనుచినదనియు నెలుకపలచి పెక్కుమందికే మార్గము త్రొక్కుట యుచితమని తోచునో దానిననుసరించుట ప్రతిమనజుని కర్తవ్యమైయున్నది. అట్టిది వేరవేర వలయునన్న నప్పుడుసభలు జరుపుటకన్న వేరు మార్గమే మున్నది. వాటికి ఖచ్చితమైనది ఈ సభలు జరుపుట ఆవశ్యకమైనందున సభను తలపెట్టినప్పుడు దానికర్తవ్య మెద్దియో చక్కగ విశదపరచి, అయ్యదియెంత కాలమున కొకసారి జరుగ వలయునో నియమించి చక్కగ విశదపచి యీ సభలలో తలపెట్టిన కార్యములను మరల సభ కూడువరకు నెరవేర్చగలుగు కార్యనిర్వాహక సంఘముల నేర్పరచి సభ యందును తీర్మానింపబడు కార్యముల నిర్వహింప నియమింప వలయును అట్లు ఏర్పరుప బడిన సంఘములు తిరుపరి జరుగు సభలందువాని నియమిత కార్యముల నెంతవరకు నెరవేర్ప గలిగినది యు వారి కార్యనిర్వాహణ సమయంబున నెదుర్కొన వలసిన యిక్కట్టుల గూర్చియు ముందు జరుగవలసిన పనినిగూర్చి, యెట్టిమార్గమును త్రొక్కుట యుచితమోయను యంశములను గూర్చి విపులముగ నెరుక పరుచవలెను. సభలప్రయోజనమై నుదహరించిన విషయములనెంతవరకు నిర్వహింప గలుగుదుమో వానిని బట్టియుండు ననుట మాత్రము సందియములేదు.

ప్రతిసభలో కేద యున్నది. సభయు ప్రదముగ గావలెనన్న మంచి ఉపన్యాసములు కావలెను మనమందరము మాగివారమై కూర్చున్న సభ ఎట్లు జయప్రదముగా జరుగునో యోచించుడు ఉపన్యాసము మనోరంజకముగ నుండవలెను.

ఉదా—మనమొక సురాపానకుని సురాపానము మంచిదికాదు. మానుమనిన మానడు. ఏలయన మనమాటలలో మనోరంజకత లేదు. కానివాని మనసున్న కొన్నాళ్లప రాయిపై నిదుపడ్డ పెరివాడు సురాపానము మానుముకొని ఇక్కే మధ్యపాన నిషేధ మాటలవాని గురువుగారుచెప్పినవాడు వేగిరముగ మానును ఏలయన ఆగురువుగారి మాటలలో సత్యము మనోరంజకత యుండుట వలననే.

ఈ సభలు ప్రజలభావము లిట్టివనియు ఒండొరుల భావము లెట్లు పరిణమించు చున్నవోయని యెరుంగుట కొరకు ఆట్టి భావములు వ్యాపింప జేయుటకు ఏర్పరుపబడినవే గాని గవర్నమెంటువారి చట్టముల వలె శిరసావహింపకున్న దండింప బడుదురనియు నిప్పు జేబులోబడ్డ బ్రాహ్మణునివలె నిప్పు గొరుప్ప దగ్గరకు పోయి ఏ రెండు మూడు వందలో కట్టుపెట్టి తీర ప్రసాధములు గైకొను వరకు కులము లోనికి రానీయననియు ఏకీభవించవలసిన యవసరము లేదు. ఈ విషయము మీ రందరు చక్కగ గుర్తుంచ గలరనియును గుర్తెరింగినవారు తమ కిష్టము లేని తీర్మానములు గావించు నప్పుడు, తిరస్కరించెందరో వారి యుద్దేశముల ప్రబలముగ జేయుమంటేటుచు మంటూ పత్రముగ వ్యాపింపజేసి మరునటి సభయందే తీర్మానములను రద్దుపరుప యత్నించుటయే వారి కర్తవ్యము ఇయ్యది తమ ధర్మమని ఎరుంగక అట్టి సమయములందు దిక్కు తెలియనివారి వలెను గొణుగుచుడు వలెను వెళ్లి ఉక్కుడెలను విప్పిగుట ఆన్యాక్రమము అట్లు చేయువారి మతిపోవను లోపముంటయేగాక సభను నొక్కిపట్టగలవారి వలన కలుగుచున్నదని గ్రహింపవలెను కావున ఇట్టి ప్రాముఖ్యత గల సభలపై గల నిరభ్యంతరపు టాజ్ఞయును గ్రంథాలయ విద్యా సంస్థలపైన గల నిగరానియు సర్కారువారు తొలగింతురు గాక యని ప్రార్థించు చున్నాను

ఇంకొక చెప్ప నేటికి మన గ్రంథాలయము సుమారు ౨ సంవత్సరములనుండి బీదస్థితిలో కార్యదర్శిగారి గృహములోనే యున్నది. ఈ గ్రంథాలయమువారి ఉత్సాహము వలననే ఇంతవృద్ధి కివచ్చినదనియు వారు ఉత్సాహవంతులనియు వేరు చెప్ప నవసరములేదు. మరియు గ్రంథాలయము హితైషులందరికి వినతియేమి కావున తామందరేకీభవించి ఒకస్వంత భవనము గట్టించి గ్రంథాలయమును మన రాష్ట్రములో కెల్ల పెద్దదిగ నీయు ప్రార్థన. సభాధ్యక్షులకు మానకందరకెని దేవుడు చిరాయు రారోగ్యమిచ్చి పెద్దపెద్ద సభలలో పాల్గొను నట్లు జేయును గాక యని ప్రార్థన.

నల్లగొండ

ఇక్కడ నకూరా ౫౭ సం నుంచి సమస్త ఔషధ ఓషధుల వ్యాపారము చేయుచు వైద్య నిధియని పేరు పడ్డ శ్రీ మహాలక్ష్మి సంపన్నులైన మోతీలాల్ సేటుగారు కలకత్తా డాక్టర్ అని ఖ్యాతిగాంచిన కవిరాజ్ టి. ఆర్. శర్మ గారిని బాగా పరిశీలించిరి. 22 సం॥ నుంచి యున్న మూర్ఛ అయిదువారముల లోను 30 సం॥ నుంచి యున్న కఠిన దమ్ము (శ్వాస) ను నాలుగు వారముల లోను 20 సం॥ నుంచి యున్న తీవ్ర ఋతు శూలను మూడు వారములలోను 40 సం॥ నుంచి యున్న యూనానీ డాక్టర్లు వదలిన అతి తీవ్ర మంటగల మూత్ర నిరోధమును ఆరు వారములలోను సరియని చాలించుకున్న సం॥ వ్యాధిని 18 రోజులలోను కవిరాజ్ టి. ఆర్. శర్మగారు అత్యాశ్చర్యముగ నిర్మూలించిరి. ఎట్టి కఠిన స్థితి వ్యాధినైన వారికి సులభమునా కుదుర్చుచున్నారు. వేషము డాంబికము అసత్యము పరిద్వేషము లేనినిగురు గప్పిన నిప్పువంటి యీ మహానుభావుని శ్రీ మోతీలాల్ సేటుగారు గొప్ప సహోదేదాస్తు పెట్టి ఉ కే దార్లు కలిసి యీ నల్లగొండలోనే కొంతకాల మాపదలచిరి. కఠినరోగ పీడితులకు తెలియగలందులకు ప్రచురించడమైనది.

పండిత మదనమోహన మాలవ్యాగారి ప్రకటన

గాంధిమహాత్ముని అరెస్టు చేయుటచే భారతమాత వక్షస్థలమున పోటు పొడుచుటయే

మహాత్ముని అరెస్టు చేయుట ద్వార ప్రభుత్వమునకు ప్రజలకును గూడ చాల ముఖ్యమైన విషయము

కలకత్తా, మే ౧౦:—మహాత్ముని అరెస్టును ప్రస్తుత రాజకీయ స్థితిని గూర్చి పండిత మదనమోహన మాలవ్యాగారొక దీర్ఘ తమ ప్రకటనను చేసిరి?

మహాత్ముని అరెస్టు

గాంధి మహాత్ముని అరెస్టు చేయుటచేత మా కధికముగు నష్టమే కలిగినది. కాని బాధ యెంతమాత్రమును కలుగలేదను విషయమును కొరతవముగారు త్వరలోనే గ్రహింప గలుగుదురు. మహాత్ముని అరెస్టుచేయుట భారతమాత గుండెలలో పోటు పొడుచుటయే. ఇది ప్రభుత్వమునకును ప్రజలకును గూడ చాల ముఖ్యమగు విషయము. మహాత్ముని అరెస్టు చేయుట వలన కొరతవముకు అధికమగు నష్టములు మహాత్ముని కధికమగు లాభమును గూడ కలిగినది. దేశమునకు నుండి నప్పటికంటె చెరసాలయందుండినప్పుడే మహాత్ముని శక్తి ప్రబలమగును. కోటకొలది ప్రజల హృదయములలో వెనుకటికంటె నిప్పుడే సంక్షోభోద్రేకములు మరింత ప్రబల గలవు. సత్యాగ్రహోద్యమమును దౌర్జన్యముగాను నిరసించుచుండిన కొలదిని దేశములో నది మరింత అధికముగా వేగముగా వ్యాపించుచున్నది. ఇది న్యాయ సమ్మతమైనదనియే భారతీయులు అందరును గూడ నమ్ముచున్నారు. అక్రమమైన శాసనములను ప్రజలు తొలగింపగోరినచో అహింసా పూర్వకముగా వాని నుల్లంఘించుటకు తమకు హక్కు కలదని ప్రజలు నమ్ముచున్నారు.

పత్రికా శాసనము

ప్రభుత్వమువారిప్పుడు పత్రికా శాసనమును ప్రకటించుట మరియొక గొప్ప పొరపాటు. పత్రికా స్వాతంత్ర్యమునకు దీని వలన అనవసరముగు ప్రబలతమమగు భంగము కలుగుచున్నది. ౧౯౧౦ వ సంవత్సరపు పత్రికా శాసనమును మరింత కఠినతరముగా నిప్పుడు మరల నములు జరుపుట కెట్టి కారణమును కనపడదు. స్వప్రతినిధములగు పెక్కు దినపత్రికలు తమ అసమ్మతిని శ్రేష్ఠముగా వెల్లడించుటకు తమ పత్రికలను నిలిపివేయుట వలననే యీ చట్ట మెంత ఘోరమైనదియును గూడ విదితము కాగలదు. ఈ చట్టమును అమలులో పెట్టునట్లు యిర్విను ప్రభువునకు సలహా నిచ్చినవారు అయనకు చాల అపకారమునే చేసిన వారైరి.

శాంతి సైనికులను పోలీసువారు కొట్టుట

అహింసా పరాయణులును నిరాయుధులునగు శాంతి సైనికులను ప్రజలను పోలీసువారు దేశమునందంతటను అతి కఠినముగా కొట్టుచుండుట వలన ప్రజలకు ఆగ్రహము మరింత ప్రబలమైనది. ఈ విధముగా దౌరతనముగారు పనిచేయుచుండుట ప్రభుత్వమునకు దౌర్జన్యమును ప్రజా పక్షమునకు బలమును గూడ వృద్ధి బొందుచున్నవి.

విదేశవస్త్ర బహిష్కరణము

ఇందువలన విదేశవస్త్ర బహిష్కారణమును గూర్చి పని చేయుచున్న మా ఖోట్లు త్రీంచుచున్న దానికంటె చేయు పనులు అధికముగు ప్రోత్సాహము దానికిప్పుడు చేకూరినది. దేశమునందు గాంధి మహాత్ముని యందును ప్రేమయు భక్తియు అభిమానమును గౌరవమును కలవారందరును స్త్రీలును పురుషులును గూడ ఆన్ని గ్రామములందును ప్రతి గ్రామమునందును యింటింటికి పోయి విదేశ వస్త్ర బహిష్కరణము ను గూర్చియును ఖద్దరు నిర్మాణము నూలు వడకుట ఖద్దరును కట్టుట మున్నగు వానిని గూర్చియు ప్రబలమగు ప్రచారమును గావింప గోరెదను. ఈ రీతిగా విధి విధానములు లేనంత కాల మెల్ల పొట్టు నిరంతరాయముగా దేశీయు లందరును విదేశవస్త్ర బహిష్కరణ ప్రచారమును గావించు చుండినచో భారత నాయకులందరును గూడ చాల గౌరవ పూర్వకముగా విడుదల చేయబడుటయును స్వరాజ్యము లభించుటయును గూడ తప్పక నెరవేర గలవు.

నేను శాంతినే కోరునట్టి వాడను శాంతి సాధనములవలననే స్వరాజ్యము లభించుట

శాంతియుతములగు సాధనముల వలననే స్వరాజ్యము లభించునను విషయమున నా సోదరుడు గాంధి మహాత్మున కెట్టి గట్టి నమ్మకము కలదో నాకుగూడ నట్టి గట్టి నమ్మకమే కలదు. కావున నా దేశీయులలో ధైర్య సాహసములు గలవా రందరును ప్రస్తుతము దౌర్జన్య ప్రయత్నములను పూర్తిగా విరమించి అహింసాత్మకములగు సాధనములకే సంపూర్ణముగు సహకారము నొసగవలెనని నేను వారి నందరిని ముఖ్యముగా కోరుచున్నాను.

ప్రభుత్వోద్యోగులందరును న్యాయ శాసనములను ప్రయోగించుటలో రేమాత్రమును గూడ మితిమీరి ప్రవర్తింప గూడదని దొరతనమువారు గట్టిగా మందలింప గోరుచున్నాను.

శాంతియుతమగు ప్రచారము వలనను రాయబారముల వలనను అధినివేశ స్వాతంత్ర్య రూపమునగాని సంపూర్ణ స్వాతంత్ర్య రూపమునగాని స్వరాజ్యమును బడయుటకు భారతీయులకు హక్కు కలదను బ్రిటిషు దేశీయులందరును గ్రహింప గోరెదను?? అని మాలవ్యాజీ ప్రకటించెను.

స్త్రీలు నిర్బంధింపబడిరి

శ్రీమతి ఉచంట రుక్మిణమ్మగారు వేదారణ్యములో నిర్బంధింపబడి ౧౨౭౨ సెక్షన్ క్రింద ౧ సంవత్సరము విడిశిక్ష దు విధింపబడిరి. హిందూదేశము లో యిప్పుడు జయిలుకు పోయినవారిలో వీరే స్త్రీ ప్రథములు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులు

రాజప్రతినిధి ప్రకటన

బ్రిటిషు విధానము పున: ప్రతిష్ఠితము

రౌండు టేబిలు సమావేశము

అక్టోబరు ౨౦ వ తేదిని జరుగవచ్చును

ప్రకటన

భారతదేశ చారిత్రమునందు ప్రస్తుత సందర్భమున్న పరిస్థితుల ననుసరించి యాలోచించిన ప్రాముఖ్య వ్యవహారముల యాథార్థ్యమును భారతదేశీయుల కెరింగింప నభిలషించెదను. భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యొసంగక తప్పదని సార్వభౌమ ప్రభుత్వాంగమ్ము [illegible] ప్రకటనయందే స్పష్టమగుచున్నదని [illegible]

[illegible]

కాంగ్రెసు నాయకుల కోపసంప్రతించుట

[illegible]

గాంధిగారి లేఖ

[illegible]

నమును వారవలంబింపుటు సమంజసముకాదని భావించితిని

లా అర్డరుల రక్షణ

రాజకీయ వ్యవహారముల నడుపు ఎవర్నను కలుగజేయుటకు గాంధిగారును వారి యనుచరులను [illegible]

విషాదోదంతము

[illegible]

మా కార్యమిప్పుడు మార్పుజెందక యున్నది

[illegible]

విజ్ఞప్తి

ఈ సందర్భమున వ్యక్తి సమ్మతముగ [illegible]

హిందూదేశ వార్తలు

అబ్బాస్ తయాబ్జీగారి నిర్బంధము

గాంధి మహాత్మాగారు నిర్బంధింప బడగనే అబ్బాస్ తయాబ్జీగారు మహాత్మాజీగారి ఇష్టాను సారము కరాడీలోని వారి సైన్యము యొక్క ఆధిపత్యమును వహించిరి. తరువాత వారు [illegible] దర్శనా ఉప్పు గనులపైకి [illegible] తేదిన దాడి వెడలిరి. [illegible]

[illegible]

మీరు అరెస్టు అయినపుడిచ్చిన సందేశము

మిత్రులారా! గాంధి మహాత్ముడు ఒకనెల క్రిందట 23 కోట్ల ప్రజల [illegible] స్వరాజ్య సంపాదనము [illegible]

[illegible]

యథార్థాలేఖలు

[illegible]

[illegible]

ప్రజల కొరకును [illegible]

తరువాత మీరు [illegible]

[illegible]

బొంబాయి భారతీయ పత్రిక సమ్మేళనము

[illegible]

గాంధి మహాత్ముని [illegible]

[illegible]

అమెరికా [illegible]

[illegible]

తూర్పు ఆఫ్రికాలోని హిందువుల మాతృభూమి యందలి ప్రీతి

[illegible]

స్వరాజ్యనిధికి భూరి విరాళము

[illegible]

బక్రీదు పండుగ

హిందూ దేశములో అన్ని ప్రదేశములందు [illegible]

[illegible] రాణిముత

శ్రీమతి [illegible]

[illegible] కాంగ్రెసు [illegible]

[illegible]

ఆంధ్రనాయకులు [illegible]

[illegible]

(8 వ పుట చూడుడు)

గోలకొండ పత్రిక

ప్రమాదూత నామ సంవత్సర వైశాఖ బ|| ౫

శనివారము

హైదరాబాదు

విద్యామహాసభ అధ్యక్షుని చిలుకపలుకులు

రెండు దినముల క్రిందటనే హైదరాబాదు విద్యామహాసభ జరిగెను. అది ఏమి అదృష్టమో కాని ఈ విద్యామహాసభకు అధ్యక్షులు ఆహ్వాన సంఘాధ్యక్షులు ప్రభుత్వపు ఉద్యోగులే. హైదరాబాదు సంస్థానములోని … వహించిన … ను ఈ సభ సంబంధము లేదు. … ఈ మహాసభ ప్రజాపక్షమున జరిగినదని చెప్పుట సంశయాస్పదము.

పడియున్నట్లు ఇప్పుడు మేము … విమర్శించదగినది విద్యామహాసభ యొక్క అధ్యక్షులైన అబ్దుర్ రహమాన్ ఖాన్ గారి అధ్యక్షోపన్యాసములోని కొన్ని మాటలే.

In my Opinion 'Pardha' is by no means an obstacle for women's education. I am afraid Hyderabad people have not as yet fully realized the importance of educating their women folk. Those persons *who await the removal of Purdah* prior to imparting education to their female relations will find that purdah may disappear altogether from families but they will remain as ignorant as ever.

"గోషా పద్ధతి స్త్రీ విద్యకు ఆటంకము కానేకాదు. హైదరాబాదు వాస్తవ్యులు స్త్రీల విద్య యొక్క ప్రాముఖ్యతను గ్రహించలేదని నేను భీతిల్లుచున్నాను. పరదా పద్ధతి తీసివేసిన పిమ్మట స్త్రీజనమునకు విద్య గరపవలయునను వారు తుదకు పరదా పోయినను వారి ఆడబిడ్డలు పూర్వము వలెనే ఎల్లప్పటికీ మూర్ఖులుగనే యుందురు."

పై నుదహరించిన వాక్యములు విద్యావంతులైన సభ్యుల యెదుట పలికిరి. మేము పై మాటలు వ్రాయుటలో నేమైన మా ప్రొఫెసర్ గారికి అపరాధము చేయుచుంటిమేమో యని వారి మాటలలోనుండి మొదటి వాక్యమునే గాక ఆ వాక్యముగల ఆ పారా … ను పై నుదహరించితిమి. అబ్దుర్ రహమాన్ ఖాన్ గారు చాల సంవత్సరముల నుండి ఉస్మానియా కళాశాలయందు ప్రిన్సిపాలుగనున్నారు. అట్టియున్నప్పటికి వీరు పై వాక్యము లాడిరనుటకు మేము మిక్కిలి చింతిల్లుచున్నాము. వీరికి విద్యకు నిజమైన లక్షణము (Definition) తెలియదని యే భావించవలెను. కేవలము … లేక … ఎలుగెత్తి … గునట్టి విద్యయా? అట్టియున్నప్పుడు … పరదాల వెనుక నుండి … వారిని … చూచి … వారి దృష్టులను … శరీరము … నవాబు విద్యావంతులే నా … చూపును … శాలల … విద్యాసంస్థ … అని గెలచనోడి విఖ్యాత ఇంగ్లీషు కవి వర్డ్స్‌వర్తు … చూచుచు … ప్రకృతివల్ల నేర్చుకొన వచ్చుననియు అట్టి విద్య చిలుకలవలె పాఠశాలలయందు … కన్న శ్రేష్ఠమనియు … పద్యమగు Shepherd and the philosopher యందు తెలియుచున్నారు. ఇది … తెలిసియున్నను మన కళాశాల ప్రిన్సిపాలుగారు "గోషా పద్ధతి స్త్రీవిద్యకు అంత ఆటంకము కాదని నాకు తోచుచున్నది" అని పలికిరి. … స్త్రీల కష్టములు తెలియవు కాబోలు. … ప్రకృతిని చూచుటకు … స్త్రీల విద్యకు గోషాలు ఆటంకము కాదని ఎట్లు నుడువుదురు? … స్త్రీలు ఇప్పుడు చదువు చదువక గోషా … తీసిన … మూర్ఖులుగనే యుందురట. … గోషానువదలి దేశసేవ చేయుచున్న స్త్రీలు మూర్ఖులా? లేక వారు మన ప్రొఫెసర్ గారి అభిప్రాయ ప్రకారము ఇప్పటి విద్య వచ్చినంతవరకు గోషానుండి వచ్చిన మూర్ఖులుగా … అందువలన గోషాలోని స్త్రీలు ఇప్పటి విద్య నేర్చుకొనవలెనని … అభిప్రాయము కామోలు. ఎంతమట్టుకు విద్యవచ్చినను వంచితే. … ఇప్పుడు … గోషానుండి పోవలయునా? లేక విద్యవచ్చిన తరువాత అనగా అంతవరకు వేచియుండి గోషా పోవలయునా అని రహమాన్ ఖాన్ గారి వంటి వారడిగిన గోషాపోయిన తరువాత స్త్రీలకు ఇప్పుడుండు విద్యకన్న శ్రేష్ఠమైన విద్యవచ్చునని విన్నవించుచున్నాము. అయితే మమ్ము గోషాపోయినంతవరకు స్త్రీలకు విద్యగరపవలదా? అని ప్రశ్నించిన గోషా ఉన్నప్పటికిని విద్యగరపవలసినదే కాని ముఖ్యముగా గోషాయను ఘోరమును ముగించుటకుగా ప్రయత్నింపవలసినదని విన్నవించుకొనియెదము. గోషాపద్ధతి స్త్రీలు శ్రేష్ఠమైన విద్య నేర్చుకొనుటకు గొప్ప ఆటంకమని మేము వేరే చెప్పనవసరము. గోషా పద్ధతి స్త్రీల విద్యకు అంత ఆటంకము కాదన్న విఖ్యాత ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాలు గారి వాదము యొక్క విషయమును బలపరచుకొనుటకు ఎవ్వరైనను మాకు వ్రాసి పంపిన మేము ప్రచురించుటకు సిద్ధముగా నున్నాము.

శ్రీ భూపాలు బేగము గారు

విఖ్యాత స్త్రీలగు భూపాలు బేగము గారు మరణించిరని తెలుపుటకు చాల చింతిల్లుచున్నాము. వీరు చాల నిపుణతతో రాజ్యము చేసిన హైందవ స్త్రీలలో నొకరు. శ్రీ బేగముగారు విఖ్యాతులగు దోస్తుమహమ్మద్ సంతతివారు. భూపాలును రాజ్యము చేసిన స్త్రీలలో మూడవవారు. శ్రీ వీరు హైందవ స్త్రీల అభివృద్ధికై ఎక్కువ పాటుపడిరి. భారత మహిళా మహాసభకు నొకపర్యాయము అధ్యక్షులై … భారత నారీమణులయందు తమకుగల విశ్వాసమును వెల్లడించిరి.

శ్రీ వారు విద్యావిషయమై మేము కృషిసలిపిరి. తాము స్త్రీలైనప్పటికి అలీఘరు విశ్వవిద్యాలయము యొక్క … అధ్యక్షులుగా చాల సంవత్సరములుండి … విద్యాభివృద్ధికి … ప్రీతిని వెల్లడించిరి. అట్టివారు చనిపోయినప్పుడు దుఃఖింపని వారెవరు? ఇందులకై … దుఃఖ సముద్రములో మునిగియున్నట్టి వీరి పుత్రులైన ప్రస్తుత భూపాలు నవాబుగారికి మా సానుభూతిని తెలుపుచున్నాము. భగవంతుని కీర్తిశేషులైన బేగముగారి ఆత్మకు శాంతినొసంగుగాక.



నేటి వరకు నిర్బంధింప బడిన వీరుల సంఖ్య
1840

విన్నారా?

పూర్వము ఒక చిన్న కథ చెప్పెవారు. అందులో ఎలుకలన్నియు ఒక సభ చేసినట్లు చెప్పియున్నది. ఆ ఎలుకల ఆలోచన ఏమనగా ఆ యూరిలోని ఒక పిల్లి ప్రతి దినము ఎలుకల చంపుచుండెడిదట కాబట్టి దాని మెడలో ఒక గంట గట్టిన తరువాత దాని రాకను కనుగొని అందరు పరుగెత్తి వెళ్లవచ్చును అని తీర్మానించిరి. అప్పుడు చిన్న ఎలుకలన్నియు చాల ఉత్సాహముతో తిప్పక కష్టపడినదే లేనిచో మనము బ్రతుకలేమని చాల ఉత్సాహముగా మాటలాడిరి. ఇంతలో ఒక 'నాయక' ఎలుక లేచి "గంటగట్టిన బాగుండును గాని ఎవ్వరు కట్టువారెవరు?" అని ప్రశ్నించినది. ఆ మాటలు వినగనే అక్కడి చిన్న ఎలుకలన్నిటికి కోపము వచ్చి వెడలి పోయినవి!!

అట్లే మన రాష్ట్రములోని చిన్న చిన్న నాయకులందరు ఒక సభ చేసి "గాంధి మహాత్ముని నిర్బంధించినారు కాబట్టి అన్ని పట్టణములలో చేసినట్లే ఇక్కడ గూడ ఒక హరతాళమును జేసి ఊరేగింపును తీయవలెను" అని తీర్మానించిరి. హరతాళము సంగతి "అన్ని పాములాడిన ఏలికపాము గూడ ఆడినదట" అన్న సామెతైనది.

ఇంక ఊరేగింపు సంగతి యా! పై జెప్పిన ఎలుకల సభ రీతియైనది. ఎట్లన చిన్న చిన్న నాయకులందరు కలసి ఊరేగింపు జేయవలసినదని బహు నిపుణతతో ఉపన్యాసములనిచ్చిరి. అంతట ఒకరు నాయకుడు లేచి "ఎవరు వీరిలో నాయకత్వమును వహింతురు? ఇప్పుడు పోలీసు వారు ఊరేగింపు వలదని గస్తీ నిచ్చినారే! మనము ఊరేగింపు తీసిన వారు తప్పక జేలుకువద్దనే ఆపెదరే! అప్పుడు మన మందరము ఇంటికి పోవలసినదే" అని దీర్ఘముగా నిదానముగా తెలిపిరి. అంత చిన్న నాయకులందరు వారివారి ఇండ్లకు వెడలిరి.

* * *

* * *

పూర్వము మన దేశమంతయు ఒక చక్రవర్తి పరిపాలించెవారట. వారి పేరు మహమ్మద్ బిన్ తుగ్లక్ వారు చాలా ఆలోచన పరులట. వారి ముఖ్య పట్టణము ఢిల్లీ పట్టణమే. అప్పుడు దక్కను వారు ప్రతి పర్యాయము తిరుగబడుచుండెడివారు. ముఖ్య పట్టణమును ఢిల్లీనుండి ఇండియా మధ్య నుండు దౌలతాబాదుకు మార్చిరి. ఢిల్లీ ప్రజలకు … మాటలో … ది … దౌలతాబాదునుండి ఢిల్లీని ముఖ్య పట్టణముగా మార్చిరి. … ఢిల్లీ వారు ఢిల్లీ చేరు సందర్భంలో … ను …

...మంది వైకుంఠమునకేగిరి. కుదకు అనేకులు ఢిల్లీలో నేటికి ...మంచముపై మిగిలిరి.

ఆశ్లే ఇప్పుడుగూడ మన హైద్రాబాదులో ఎండకాలములో పాపము ఎండలు ఎక్కువయినవని మొదట సర్కారు కచేరిలన్నియు ౧౦ గంటలు మొదలు మధ్యాహ్నము నాల్గు గంటల వరకు పనిచేయు పద్ధతినితీసి ప్రొద్దున ౭౹ నుండి ౧౧౹ వరకు పనిజేయునట్లు చేసిరి. తిరిగీ అది బాగలేదని మళ్లీ ౧౦ నుండి ౧ వరకే పనిచేయునట్లు చేసిరి ఇదియు బాగులేదని మళ్లీ ౭౹ నుండి ౧౧౹ వరకే పనిచేయునట్లు చేసినారట!

*　　*　　*

*　　*　　*

మొదలు హైద్రాబాదు యందు మత ప్రచారము చాల తక్కువగా నున్నందుచే ప్రజలు ఏలాంటి మతమత్తు లేక బాగుగ కాలము గడుపుచుండిరి. అయితే ఇంతలో ఒక అవతారపురుషుడు వచ్చి "హిందూ మతము మంచిదిగాదు. మహమ్మదీయ మతము చాల శ్రేష్ఠమయినది కనుక తామందరు మహమ్మదీయులు కావలసినది" అని "వాజ్" చెప్ప మొదలిడెను. అది చూచి ఢిల్లీ నుండి పండితుడరుదేగి అవతార పురుషుని మాటలు అబద్ధాలు. ఆర్య మతము "అలంగీరు" మతము కాబట్టలందరును ఆర్య సమాజకులు కావలసినది. ఈ మతములో మంచి సంస్కారములు ఉండాయి' అని ఉపన్యాసములివ్వ మొదలిడిరి ఇంతలో పూర్వాచార పరాయణులకు కోపము వచ్చినది. కాబోలు' వారు కాశీ నుండి ఒక ఆచార్యులను దెప్పించి ఆర్యసమాజమత సంస్కారిణులన్నియు పిచ్చివి. ఆ మత సంస్కర్తలందరు బుద్ధిహీనులు. పూర్వాచరణ మతము శ్రేష్ఠమైనది కాబట్టి అందరు పూర్వాచార పారాయణులు కావలసినది" అని వారు ఇంగ్లీషున బోధించిరి. ఇంతకే బ్రహ్మ సమాజకులు విట్ఠల చంద్రపాలు గారిని రప్పించదలచిన బాగుండునని యనుకొనుచున్నారట. అయితే పాపము క్రియాస్తవులు మాత్రము ఇక్కడ కు కొట్టుకొనిన మానవవానికి లాభము ని కాబోలు "హాలో హారీ హేవ్" రహస్యముగా చూచుకొంటున్నారు. ఈ ఘోషణచే హైద్రాబాద్ యందు మొక్కుడ మున్నదిన మతవాదనలె ...మా ...వనలు పోయి గుమ్మల వాదము ...వచ్చునేమో! ఎవరెరుగుదురు!!

...

సూచన

మా వ్యాస కర్తలకు ఒక సూచన ఇప్పుడు వ్రాయుదలచుచున్నాము. మాకు వ్యాసములు వ్రాయు వారికి ముఖ్యముగా మేము వ్రాసుకొనవలసిన మనవి ఏమన వ్యాసములు మంచిగాను విడివిడిగాను వ్రాయవలయును. లేనిచో వాటిని మేము త్వరగా చదువుకొనలేము, అందుచే త్వరగా అచ్చువేయజాలము. ఇంకొక విషయమేమన మాకు పంపు వ్యాసములు చాల పెద్దవిగా నున్నవి. అందుచే వానిని ప్రచురించుటకు చాల స్థలము కావలయును. మా పత్రికలో ఇప్పుడు మేము అంతస్థలమును వృథా పుచ్చ జాలము. కాబట్టి వ్యాసములు చాల పెద్దవిగా నున్న మేము ప్రచురింప జాలమనుటలో ఏలాంటి అతిశయోక్తిలేదు. పైగా మా వ్యాసముల ప్రచురించుటలేదని తిరిగితిరిగి జాబులు వ్రాసిన అంత ప్రయోజనముండదు. మీరు వ్యాసములు వ్రాయు కాపల యునన్న వాని పోస్టు క్రయమును పంపవలయును. లేనిచో వ్యాసములు వాపసు రాజాలవు. వ్యాసము లెప్పుడైనను మా పత్రికలో రెండుకాలములు వచ్చునంతయైన బాగుండును.

గో. సం.

(౫వ పుట తరువాయి)

ధింపబడిరి వీరికి ఒక సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను

శ్రీ౹ శ్రీ౹ భూపాలు బేగంగారు

భూపాలు సంస్థాన బేగంగారు మరణించిరి

విమాన ప్రయాణము

మాన్ మోహన్ సింగ్ అను వ ...గా విమానములో ప్రయాణము చేసివచ్చిన మొదటి హిందువుడు. వీరి విమానము ఒకచోట ...గా నశించుటచే ఇంగ్లండునుండి ఇండియాకు వచ్చుటలో ౪ దినములు ఆలస్యమయ్యెను. అందుచే వీరికి ఆగాఖానుగారు ఇచ్చెదనన్న ౫౦౦౦ పౌండ్ల ...నాల బహుమతి రాకపోయెను. వీరి వెంట ఇంకొక యువకుడు ఇంగ్లండునుండియే హిందూ దేశమునకు వచ్చెను. వీరు హిందూదేశమునకు వచ్చిన ...రములలో పుగ సేవచ్చి అందుచే వీరికి ...గారి బహుమానము దొరకును.

ఈ ఇరువురు యువకులకు హైందవులు ఘనముగ స్వాగతము సలిపిరి.

ఇపుడు మిస్ జాన్సన్ అను నొక ఇంగ్లీషు యువతి ఇంగ్లండునుండి ఆస్ట్రేలియాకు ఒంటరిగా విమానములో ప్రయాణమై పోవుచున్నది. ఈ యమ ... నెల ౧౫వ తేది రంగూనునకు కలకత్తా నుండి ప్రయాణమయ్యెను. ఇందు ...ను ఇంగ్లండుతోని పత్రికలన్నియు ఈమెను మిక్కిలి గా పొగడుచున్నవట. ఇట్లు ... సాహసికురాలు ఎవరో!

పత్రికా సంపాదకులసభ

వైస్రాయిగారు ఇచ్చినపత్రికా శాసనమును గురించి చర్చించుటకై హిందూదేశములోని పత్రికాధిపతులందరు బొంబాయిలో నొక సభ ఈ నెల ౧౫వ తేదిన చేయుచున్నారు. ఆసభ హిందూ పత్రిక సంపాదకులగు ఎ రంగస్వామి అయ్యంగారు అధ్యక్షులుగా చెన్నపట్నమునుండి ఈ మదరాసునుండి బొంబాయికి ౧౫వ తేది ప్రయాణమైరి

తాటిచెట్లను కొట్టివేయుట

గాంధీ మహాత్మాగారు తాటిచెట్లను కొట్టివేయుమని ఆజ్ఞాపించిరి. వీరి ఆజ్ఞ ప్రకారము ...చెట్టులు కేవలము ఒక సూరతు జిల్లాలోనే కొట్టివేయ బడినవని తెలియుచున్నది.

గ్రామసమాచారములు

(District News)

నైజాము సాగరు ప్రాజెక్టు

మా స్వరాజ్యము

భారతమాత దాస్య శృంఖలముల త్రెంచుటకై స్వరాజ్య ప్రభావమును కనులార గాంచినచో భావికాలపుస్వరాజ్యమెట్లుండునా అట్లుండునా యని భావనాకల్పితస్వప్నములను మనో నేత్రముల ద్వారా భారతీయులు చూచుచున్నారు. కాని మా ప్రాజెక్టువారు యింతప్రయాసపడవలసినంత పనిలేదు. ఏలయన మేమిప్పుడే యథార్థముగా స్వరాజ్యమనుభవించుచున్నాము. ఆ కారణముచేత గాంధీలు ప్రపంచమంతయు కలవరపడుచుండి ... మా దేశమంతయు సంచలనము కలుగలేదు. మా స్వరాజ్యమును పాఠకులు గమనింతురుగాక!

పోలీసువారు

మా ప్రాజెక్టులో పోలీసువారి అటుఇటు పోగవు, వారితో వారు పనిలేదు ఖూనీలు జరిగినను తగవులాడినను, మా యనుమతి లేనిది పోలీసువారు ప్రవేశించుకొనుటకు వీలులేదు. దొంగ లెవరైన యితర ప్రదేశములనుండి తప్పించుకొనివచ్చి యిచ్చట పనిజేయుచున్న సంగతి పోలీసువారు గ్రహించినను ప్రాజెక్టు అధికారుల యనుమతి పొందక పట్టుకొనుటకు వీలులేదు. సామాన్యమైన వ్యాజ్యములను దీర్చుటకు మా క్యాంపు అధికారులకు వీరితోడు బజారుమాస్టరు కలరు కృతిమించినచో సూపరింటెండింగ్ ఇంజనీరుగారు కలరు కోర్టులకెక్కి ... సెక్షను ...లకు గుమాస్తాలకు మొదలగు వారికియ్య వలసిన దరఖాస్తులన్నియు మిగిలిపోవుచున్నవి. సాధారణముగా పోలీసువారిపై మేమాధారపడి యుండినను పోలీసు స్టేషనులు, పహారాలు, కోర్టులు మున్నగు భీతావహమైన సంస్థలు మాకులేవు. శుభాస్పదమే!

నీటివసతి

ఒకటికొరకు మేమువిచారించవలసిన పనిలేదు. పంపుల ద్వారా మంచినీళ్లు సరఫరా వారు ...గ్రామము మా ప్రాజెక్టువారే ఏవిధమైన లోపము జరిగినచో నవలీలగా మేమే చక్క జేసుకొన విలున్నది రిపోర్టులుచేసి ఉత్తర ప్రత్యుత్తరములు నడుపము

దీపములు

విద్యుచ్ఛక్తి దీపములు మిక్కిలి తక్కువ వెలకు ప్రతియింట వెలుగుచున్నవి. పవరుహౌసు ప్రాజెక్టుకు సంబంధించినదే అందువలన దీపము ఆరిపోయిన వెంటనే తగుచర్య తీసుకొనుచున్నాము

పురవారి శుద్ధ్యము

మా ప్రాజెక్టు సానిటరి ఇన్స్పెక్టరుగారు శిబిరములన్నియు దర్శించి ఆరోగ్యము భిన్నముగా నుండునట్లు జూచుచుందురు వీరు ప్రాజెక్టువారే

వైద్యశాల

ప్రాజెక్టు క్యాంపులో వైద్యశాల గలదు. మా డాక్టరుగారు ప్రాజెక్టులోనున్న నియమితమైనవారలు ఉచితముగానే చికిత్సచేయబడును. అన్ని సమయములయందు, ధనికులు పేదలను బేధములు పాటింపక దర్శన మనుగు మమ్ము కొనకయే చికిత్సచేయుట డాక్టరుగారి విధియై యున్నది

పాఠశాల

ప్రాజెక్టు విద్యార్థుల కొరకు రెండు పాఠశాలలు నెలకొల్ప బడియున్నవి. ఉపాధ్యాయులు ప్రాజెక్టువారే

సంత

ప్రతి శుక్రవారము యిచట సంతజరుగుచుండును సంతలో పనికిరాని వస్తుసామాగ్రి పన్నుకుండ విక్రయించుటకు ...కొరకు మున్నది.

వినోదములు

నాటకములు, సర్కసులు, మాజికులు మొదలగు కంపెనీవారు మా యాజమాన్యముల ప్రదర్శింప వీలులేదు కదకు భాగవతములు హరికథలకు కూడాయిట్టి నిర్బంధ మున్నది

మధుపానములు

పాశ్చాత్య కల్పితమైన విస్కీ బ్రాండీ మున్నగు విలువగల మత్తుపదార్థములు సమృద్ధిగా సారాయి సాపులు మాకులేవు. సారాయి గిడ్డంగులు మాత్రము రెండున్నవి ఇవియు లేకున్న నెంత బాగు

సినెమాలు డ్రామాలు

చిరస్థాయిగ నుండు సినిమాలు డ్రామాలు మా ప్రాజెక్టుకు దారిద్ర్యమున మునుగుటలేదు నిజకి ధర్మ ...వకు విరుద్ధ భావము లేర్పరచు సినిమాలు లేనందున, పాశ్చాత్య వ్యామోహముల కొంత యాటంకమగు చున్నది నవీననాగరికములు విజయమొందుట లేదు

నివాసముల వసతి

అద్దెలేకయే, విశాలమైన గృహము లొసగబడినవి. గృహాముల ముందు, చక్కని పువ్వుతోటలు నాటుకొనుటకు తగిన యావరణము లున్నవి. ఆ నేకులు ఆకటితోటలను నాటుకొని యున్నారు సాధారణముగా ఇంటింటికి నల్లపంపులుండి తీసును నల్లకిపన్ను లేదు

ఈ విధముగా మా స్వరాజ్యమునకే లోటులేక నడుపుకొను చున్నాము. భావికాలపుభారతీ స్వరాజ్యమునకే దినము నాగాయుండజెల్లునా? ఈ సరాజ్యము నందన్ని విధముల సౌఖ్యముల ననుభవించు చున్నమాకు, భారతదేశమును కొనన్నమైన యున్నకిష్ట పరిస్థిత స్మరణకు వచ్చునా? రాదు. రామ కల!

సూర్యాపేట

చ ...౩ ఖుర్దాము రోజున గొప్ప సుడిగాలితో పెద్దవర్షము పడినది సుమారురెండు గంటలకాలము గొప్ప భయంకర ప్రళయముగా కనపడెను. అనేక వృక్షములు నేలగూలినవి చెర్వులోనికి... లడిసిరు వచ్చినది

గ్రంథాలయ శిథిలావస్థ ఒబ్బుగామన్నది. పుస్తకములు, వార్తపత్రికలు భవనమంతట మిక్కిలి యధేచ్ఛగా పడవేయ బడియుండును భవనము శిథిలావస్థ యందున్నది. రాబోవు వర్షాకాలమునకు నిలుచుట కష్టము. రెండవతో దివ్యమైన భవనము గట్టించి యిచ్చురని ఉన్నదానిని బాగుచేయించకి పోయిన యెడల వెంటనే చెడి నలసిపోవును. యీ సంవత్సరము బాగుచెయించదేని మావిన చో భవనము చెడిపోవుట యేగాక గ్రంథములు గూడ జీర్ణమగును. గనుక కార్యనిర్వాహకవర్గమువారు తప్పక శ్రద్ధ వహింతురుగాక

యిచటి న్యాయ స్థానమునందు అంచముతీవిధి రుసుమని జరుగుటయు కష్టము. పని జరుగదనియే చెప్పవచ్చును. యీ సంగతి న్యాయాధికారి సమక్షమున మనవిజేసికొనినచో కొంత పరిశీలన తప్పక విమర్శజరుగక పోదు కాని యీ పద్ధతి సర్వ సాధారణముగ నుండి బహిరంగ రహస్య మగుటచే ప్రజావాదు మూకీభావము వహించు చున్నారు.

గ్రామము కొంతకాలముల క్రిందట వైశ్యవితంతో వ్యాపార మొకటి జరిగియుండెను. అందువలన కలిగిన కక్షల తీర్మానము వల్లో సప్తవ్యాపారులు బహిష్కారముల స్వకులములనుండి వెడ పరచినట్లు తీర్మానించి యుండిరి. అందువలన పంచాయితీల పక్షమున సప్త వ్యాపారులకు మననష్టము క్రింద నెలవు ... దావా ప్రవేశ పెట్టనున్నట్లు తెలియు చున్నది.

ఇచటి సర్కారీ దవాఖానయందు డాక్టరుగారు శాస్త్రోక్తముగా పనిచేయు చున్నారు. ...కి యిజ్జ ఖ చేయుటయందు బహు సమర్థులను ...కాలము వద్ద యీ పద్ధతి యుండ

...కో రోగనివారణ చేసిరి. అప్పటినుండి రోగిదు జ్వరముతో గలసి మంచము ప్రవేశించెను. సనుక ఆయన మూ స్వయముగ ఆయుర్వేదము వైద్యుల పరిశీలన జరుగుచున్నది. [illegible] సర్కారు నుండి ఏమీ జరుగుట లేదు.

ఇచ్చటి అధికారి వర్గములోని యొక్కరు వ్ర తాలూకాదారు మోటారుపై నార్కాపేట కు పోవుచుండగా దారిలో ఖమ్మం కెట్టుకొని ప్ర యాణము సలుపుచుండగా ... ప్రయాణము కలిగినది. [illegible] ... దవాఖానకు తీసుకొని పోయి వారికి చికిత్స ... దవాఖానాయందు ... నిమ్మళ భారము చేయుచున్నారు.

ఓరుగల్లు

(౧)

[ఒక విలేఖరి]

శోభనమా, శోచనమా!

మొన్న మొన్న నే హనుమకొండ ... బాజారులో నొక వింతశోభనము ... [illegible] ... ఇరువది సంవత్సరముల వయస్సు గల ... యొక్క యువకుడు ... [illegible]

[illegible]

హనుమకొండ వార్తలు

[illegible]

ఇచ్చటి ప్రముఖులును, అధికారులును యీ విషయమున కృషిచేసి యిచ్చటి ప్రజల బాధలను తొలగింతురని కోరెదను.

కళాశాల

వచ్చే ఏ. మెట్రిక్యులేషను పరీక్షకు తేదీలు దగ్గరపడుచుండగా యీ మూడు తరగతుల విద్యార్థులను తమ తమ గృహములకు వెళ్ళియున్నారు. తక్కిన తరగతుల పరీక్షలు ౧౫ ఖుర్దాదు వరకే అయినప్పటికిని కొన్ని విద్యార్థులను ఇండ్లకు వెళ్ళనీయుట లేదు. బడికి వెళ్ళని విద్యార్థులకు జరీమానా విధించుచున్నారు. పాఠశాలకు వెళ్ళని విద్యార్థులను పరీక్షలలో నుత్తీర్ణులు చేయమని బెదరించుచున్నారు. ఒకటి రెండు దినముల కొరకై న విద్యార్థుల కీయుటలేదు. వీరు పాఠశాలకు వెళ్ళ చేయునదేమియు గానబడుటలేదు. రాత్రి ... విద్యార్థులును ఉపాధ్యాయులును ఒకరి కొకరు ... తప్పు ... తరగతిలో ... పనిలేక పోయినను మాటలాడుట ... లేదట మాటలాడిన ... వ్యాక్తేమనను ... పాల వారి ఆనుమతి ... దు వీరి కొట్టుచుంటే నియమముల ... [illegible] ... విద్యార్థులు ... చేయుట ... పాఠశాల ... ఖుర్దాదు ... అంతవరకు విద్యార్థి ... [illegible]

పోస్టాఫీసు

[illegible] ... పోస్టాఫీసు ... చాల వివిధముగా ... ఉత్తరములు ... హనుమకొండలో ... [illegible]

రోగములు

ఇచ్చటి రోడ్లు ... మనుష్యులు నడచుటకు ... [illegible] ... పూజ్యులు ... [illegible]

క్రోధివార్త

(ప్రత్యేక విలేఖరి)

[illegible] ... ఉత్సవములు ... [illegible]

స్వదేశాభిమాన ప్రదర్శనము

జైన మందిర యుత్సవ సందర్భమున అక్కడ స్వదేశాభిమానము గల వారు చేసిన ప్రదర్శనము గావించిరి. ఇందు వాఙ్మయములో మన్ని [illegible] ... గీతములు పాడిరి. వీరి ప్రబోధము గాంచి వీరశైవులు ... తోచుచున్నది. ... ఇకను స్వదేశాభిమాన విషయములను, ... విషయముల ... గావించిరి.

జీవరక్షా జ్ఞాన ప్రచారక

మండలివారు గూడ నీ యుత్సవ సందర్భమున కే విచ్చేసి ప్రజలకు ప్రబోధ మొనర్చిరి.

శోకసోకలు

జమాబందీ నెరవేర్చుటకై గ్రామ తాలూకా నాయబు గిర్దావరు గారును విచ్చేసిరి. ... గారు ... [illegible] ... సందర్భమున హైదరాబాదున ... మరల ... [illegible]

జమాబందీ

ఈ గ్రామ జమాబందీ ప్రారంభ మైనది. ఈ వత్సరము నవాబుగారు స్వయముగా జమాబందీ నెరవేర్చెదరని తెలియుచున్నది. ... [illegible] ... ప్రజాక్షేమాభివృద్ధి కార్యము ... చేయుచున్నారని ... సంతసించుచున్నాము.

పాఠశాల వ్యాయామము

ఇదివరలో పాఠశాల విద్యార్థులకు వ్యాయామము నేర్పించెదరని ... [illegible]

నీటి వసతి

మా గ్రామమందు కొన్ని కొలనులను, చెరువులను, గలవు. అవి ప్రస్తుతము కలుషితమైనవి ... [illegible]

పారిశుద్ధ్యము

ఈ గ్రామ పారిశుద్ధ్య విషయమున ... [illegible]

వైద్యశాల

ఈ గ్రామమున ... వైద్యశాల గలదని ... [illegible]

స్థానిక వార్తలు

కచేరీల పనులు

౧ం తేదీ నుండి ... పనులు ... కచేరీలు ౭౹ గంటలనుండి ౧౧౹ గంటల వరకు పనిచేయుచున్నవి.

రాక పోకలు

నవాబు ... బహద్దూరువారు ... వెళ్ళిరి. ఇంజనీయరింగు మంత్రులగు ... బహద్దూరు గారు ... ౧౮ వ మే తేదీన వెళ్ళిరి.

మే నెల ౧౮ వ తేదీన బెంటన్ గారు ... నుండి తిరిగి వచ్చిరి.

రాయల్ సర్కస్

ఇప్పటికి కొన్ని దినములనుండి రాయల్ సర్కస్ ప్రతి దినము రెండు ప్రదర్శనలు జరుగుచున్నవి. వీరి ప్రదర్శనములు చాల బాగుగ నున్నవి. కొన్ని ... దినమున ... ప్రదర్శనమును ... గంటలవరకు ... (Motor jump) ... [illegible]

మీ. ఏ. ...

[illegible]

మీ దయానంద నాయుడుగారు

మందలించ బడిరి.

[illegible]

ఒకటే మాట! ఒకటే బాణము

నీవు పురుషుడవైన ఎడల ఫలాపేక్షా రహితుడవై పరమేశ్వర తత్వమును తెలియుము

గురువిద్యా కళాశాల

౧ స్వామి అభయానంద గీతా శ్రీ పాదతీర్థ ౨ ఏకాంబ్ర జోషీ (హిందూ శ్రీ ఆశ్రమమునంద్యాల)

౧. వీరు గురువిద్యా కళాశాల అభివృద్ధికై ధనము ప్రోగుచేయుటకు దక్కను దేశమున సంచారము చేయుచున్నారు. వేద రహస్యమును, వేదాంత విధిని సాంగముగ సహేతుకముగ తెలుపగలరు. దోషము నిరూపించిన యెడల ౩ సంవత్సరములు దాస్యవృత్తిని చేయగలరు.

జీవన్ముక్తి రహస్యమును తెలుసుకొనగోరు వారు వీరు వ్రాయుచుండెడు గీతాత్రయార్థ రహస్యమును ముద్రించుటకు రూపాయిలు ౬౦౦౦_౦_౦ ధరాదాయముగా యొసగవలెను. ౩ సంవత్సరములలో పైకము వాపసు చేయబడును.

౨. జోషీ గారు ఛాయా గ్రహణ Photograoh water & oil paintings రుశిల్పము శుద్ధముగ సులభధరలకు ౩ రూ మొదలు ౩౦౦౦_౦_౦ వరకు తయారు చేయగలరు.

విద్యా పరీక్షను చేసి కళాశాలాభివృద్ధినిగోరు సత్పురుషులు ౧ నెల మాత్రము యీక్రింది చిరునామాకు వ్రాసి వివరమును తెలుసుకొనప్రార్థితులు.

స్వామి అభయానంద
c/o గుండం సీతారామయ్యగారు
గాలి అంపణ్ణగారు, నారాయణపేట,
దేవరకదర, దక్కను

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొనుచుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను. ఆట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుడు. వేనవేలు ప్రజలువాడి సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒకసారి వాడి చూచినగాని మీకు బోధపడదు. ౩౨ మాత్రలు గల డబ్బి ౧ కి రు ౧_౦_౦ వివరములకు ఉచితముగా పంపబడు మా పుస్తకమును ౧౫౧౦ చూడుడు

ఏలయువారు:—
ఆతంక నిగ్రహ ఫార్మసీ
౨౬ బ్రాడ్వే మద్రాసు,
ఏజంటు:—N. పద్మరాజు.
మొయిజాహీ మార్కెటు.

ఆంధ్ర బుక్కు డిపో

గృహలక్ష్మి సచిత్రమాసపత్రిక సం॥ చం॥	4_12_0
సమదర్శిని ఆర్ధవారపత్రిక సం॥ చందా	5_15_0
కృష్ణా పత్రిక సం॥ చందా	4_12_0
పశువైద్య విస్తృత దీపిక.	2_8_0
హిందూలా, ధర్మశాస్త్రము.	7_8_0
నిత్యానుసంధానము టీకాతాత్పర్యము.	5_3_0
మైలవర బాలభారతీసమాజ సావిత్రి	1_0_0
ఆత్మకథ మహాత్మా గాంధీగారిజీవితము	1_4_0
ఆంధ్ర వాఙ్మయసూచిక, ముద్రిత గ్రంథముల పట్టిక	3_12_0

ఇంకను ఇంగ్లీషు, ఉర్దు, స్కూలు పుస్తకములును, సమస్త గ్రంథములును దొరుకును. పుస్తకములను వి. పి. గా పంపగోరువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయవలయును.

నా. గౌరీశంకరవర్మ అండు కో
866 రెసిడెన్సి, పెద్దగడియారం చౌరస్త దగ్గర
హైదరాబాదు (దక్కను)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా

లిమిటెడు

హెడ్ ఆఫీసు:—బొంబాయి

ఇండియాయందలి ప్రతి ముఖ్య పట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు:—హైదరాబాద, సికింద్రాబాద

కరెంటు డిపాజిట్స్:—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీ రొక్కముల యందును ప్రారంభబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి యివ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందును ఉంచును. వడ్డి నూటికి సంవత్సరమునకు 3½ రూపాయలివ్వబడును. చెల్లబడి మొత్తమునకు సం॥నకు నూటికి 4 రూ॥ వడ్డి ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సెడ్ పార్టు డిపాజిట్స్:—

నిలువ పెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలముకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డి బాపతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్సు:—

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డి ప్రకారమివ్వబడును.

స్టర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్:

నేరుగా హైదరాబాద నుండి యివ్వబడ చేయబడును.

బంగారు కడ్డీలు: 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తిగారి మింటు మార్కుగలవి అమ్మబడును.

సేఫ్ డిపాజిట్: ముద్రవేసి పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగా నుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డి రాబట్టబడును.

ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుప బడును.

కాలేరు క్రిష్టయ్య అండు బ్రదర్సు

శ్రీ క్రిష్ణా సోపు ఫ్యాక్టరీ
సికింద్రాబాదు

సబ్బులు. స్వదేశీ సబ్బులు!! సబ్బులు.

నిజాము రాష్ట్రమందు తయారగు సబ్బులు. స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సాహ పరచుడు. నాణ్యమందు, చవుకయందు, మురికి పోవుటయందు, విదేశీ సబ్బులను మించినవి.

శ్రీరామ సోపు, లక్ష్మి, సన్ బ్రయిటు, మూన్ లయిటు, దక్కను. కొండి, బాను సబ్బులు ముఖ్య మయినవి.

కాలేరు క్రిష్టయ్య అండ్ బ్రదర్సు. అన్ని రకముల నిప్పు పెట్టెలు. సిగరెట్లు, ఒప్పరమెట్లు, బిస్కట్లు, తేయాకు, అక్క, శాక్రిన్, దారము, పటాసులు, మొదలగు సామానులు దొరకును.

Caler Kristayya & Sons

క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము అమ్మబడును. మరియు తోటల గురించి సలహా నిచ్చెదము. ధరల పట్టిక ఉచితముగా పంపబడును

ఎం. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్.
(లండను) తోట వ్యవసాయ నిపుణుడు.
ది. హాయిదరు హార్టికల్చరల్, ఇనిస్టిట్యూట్
౧౫, రెసిడెన్సి పెద్ద పోలీసు స్టేషను

గోలకొండ పవర్ ప్రెస్సు

క్రొత్త ఇంగ్లీషు టైపును మేము తెప్పించి యున్నాము. క్రొత్త క్రేడిలు మిషనుకూడ తీసుకొని యున్నాము. కావున మా దగ్గర తెనుగు, ఇంగ్లీషు అచ్చుపనులు చాల సుందరముగా, నరసముగా సకాలమునకు చేసి యివ్వబడును. బ్లాకు ప్రింటింగు పనులు చేయబడును.

పెండ్లి పత్రికలు, లెటర్ హెడ్లు, జాబుపనులు, నోటీసులు, పుస్తకము పనులు చేయబడును.

మీ ఆర్డర్లు వెంటనే బంపుడు
మేనేజరు
గోలకొండ పవర్ ప్రెస్సు
తూపుబజారు హైదరాబాద దక్కను

రాత్రింబగలు మోటారు ట్యాక్సీలు లభించును. కరీం మోటారు టాక్సీ, టె. నం. ౧౫౯౭ నాంపల్లి హైద్రాబాద స్టేషను

బ్రాహ్మణ సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫుజల్ గంజు హైద్రాబాద

విశాలమైన గదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము, నగరమునకు మధ్యన, ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెటులు, బజారులు మొదలగునవి అందు బాటులో గలవు ఒక సారి దర్శించిన అన్నియు విశదముగా గలవు, ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడి.

మేనేజరు.

జెనిత్ ద్రాక్షాసవ

ద్రాక్షాసవ

ఈ ద్రాక్షాసవము ఆయుర్వేద శాస్త్ర ప్రకారముగా తయారు చేయబడినది. క్షయరోగము, ఉబ్బసము. దగ్గు, రొమ్మునొప్పి, జలుబు, అజీర్ణము, మలబద్ధకము, వాంతులు, కంటి రోగములు, మొదలగు రోగములకిది దివ్యౌషధము. చిన్న పిల్లల దగ్గు ఉబ్బసములకు యిది అమోఘము. సులభమైనవిరోచనములగును. అజీర్ణము పరిహరింపజేసి నోటికి అన్నము రుచి కలిగించును. ఉపయోగించు విధము

పెద్దవారలకు ౪ నుండి ౮ చంచాల వరకు
చిన్నవారకు ౨ ,, ౪ ,,

భోజనానంతరము నీటిలో కలిపిదినమునకు రెండు లేక మూడు సార్లు ఉపయోగించ వలయును.

౧౨ పౌండు వెల

రు. ౧_౧_౭ (కల్దారు)		ప్యాకింగు వీ. పి.
౧ ,,	,, ౧_౮_౦ ,,	ఖర్చులు వేరు.
౪ ,,	,, ౦_౧౨_౦ ,,	

ది జెనిథ్ కెమికల్ వర్క్సు,
Zenith Drakshusau (ప్రిన్సెస్ స్ట్రీటు, బొంబాయి నెం. ౯

ఏజెంటు:— హరివంత్ మస్లేకర్, రెసిడెన్సి రోడు, హైదరాబాద దక్కను.

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.